జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

యలమంచిలి: 'అమ్మా జగనన్న ప్రతినిధులుగా మీ దగ్గరకు వచ్చాం..ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?' అంటూ జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి అడిగారు. ఏనుగువానిలంక గ్రామంలో గురువారం జరిగిన 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక అరుంధతీపేటలో ఆయన పర్యటించి ప్రభుత్వం నుంచి పేద ప్రజలకు అందుతున్న పథకాలు గురించి అడిగారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలంతా పాలన బాగుందని చెప్పడంతో, భవిష్యత్‌లో కూడా ఈ పథకాలన్నీ అమలవ్వాలంటే అందరూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వినుకొండ ధనలక్ష్మి, పార్టీ నాయకులు వినుకొండ రవి, మేళం రామాంజనేయులు, ఇలపకుర్తి నరసింహారావు (పండు), బళ్ల నాగేశ్వరరావు సచివాలయ కన్వీనర్లు ఉల్లంపర్తి జాన్, మల్లుల కొండలరావు, పాలపర్తి మేరీపుష్ప స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ రావూరి రామకృష్ణ, పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మేళం శేషవేణి, పార్టీ నాయకులు దిడ్ల కుమార్, వినుకొండ రాంబాబు పాల్గొన్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ శిరగాలపల్లిలో సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి, ఇలపకుర్రులో పార్టీ నాయకులు చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం/నరసాపురం రూరల్: పట్టణంలో జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. పట్టణంలోని 1 నుంచి 31 వరకూ వార్డుల్లో గురువారం కార్యక్రమం సాగింది. ప్రజలతో మాట్లాడారు. ఈ నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతీ కుటుంబానికి జరిగిన మంచిని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి జయమానుల అంగీకారంతో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించారు. ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను వారితోనే రాయించి తెలుసుకున్నారు. నరసాపురం మండలంలో అన్ని గ్రామాల్లో కూడా 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' పార్టీ నాయకుల ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: జగనన్నే మా భవిష్యత్-మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు చురుగా పాల్గొంటున్నారు. గురువారం మండలంలోని 21 సచివాలయాల పరిధిలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకుంటున్నారు. ఏమైనా సమస్యలు ఏమైనా ఉంటే గృహ సారథుల దృష్టికి తీసుకురావాలని నాయకులు కోరుతున్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు నూతనోత్సాహంతో నిర్వహిస్తున్నారు. ఇటీవలే మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో ఆచంట నియోజకవర్గంలో గడపగడపకూ మన ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రతీ గడప గడపకూ వెళ్లి వారికి అందిన సంక్షేమాన్ని వివరించారు. గురువారం పెనుగొండ మండలంలో పెనుగొండ, మెకత్రామపురం, వడలి, రామన్నపాలెం, సిద్ధాంతం, తామరాడ, మునమర్రు, దేవ, కొఠాలపర్రుల్లోనూ నిర్వహించారు. ఆచంట మండలంలో ఆచంట, శేషమ్మ చెరువు,కొడమంచిలి, ఆచంట వేమవరం, కోడేరు, భీమలాపురంల్లోనూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: జగనన్న మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోందని లంకలకోడేరు సొసైటీ మాజీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు అన్నారు. వడ్లవానిపాలెంలో గురువారం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు, కోలాటి నవీన్‌కుమార్, కడలి నవీన్ తదితరులు పాల్గొన్నారు. పూలపల్లి పెదపేటలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.


ఏనుగువానిలంకలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్


పట్టణంలోని 31వవార్డులో బ్రోచర్లు అందిస్తున్న వలంటీర్లు, గృహసారథులు


మొగల్తూరులో లబ్ధిదారులకు బ్రోచర్‌ను అందిస్తున్న వైస్ ఎంపీపీ సుబ్బారావు


పాత నవరసపురంలో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ అంటున్న గ్రామస్తులు, కార్యకర్తలు


మునమర్రులో జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఇంటింటా ప్రచారం చేస్తున్న గృహసారథులు, వలంటీర్లు

క్లుప్తంగా

జేసీఎస్ కన్వీనర్‌గా బళ్ల రాజశేఖర్



పోడూరు: మండలంలో పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని 8గ్రామాల జేసీఎస్ కన్వీనర్‌గా వేడంగి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బళ్ల రాజశేఖర్ నియమితులయ్యారు. జేసీఎస్ కన్వీనర్‌గా మండలవ్యాప్తంగా 8 గ్రామాల్లో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. తనను జేసీఎస్ కన్వీనర్‌గా నియమించడంపై జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగులకు పాస్‌ల పంపిణీ

మొగల్తూరు: దివ్యాంగులకు అందిస్తున్న పాస్‌లు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పడవల మేరీ కోరారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైల్వే, ఆర్టీసీ అధికారులు పాల్గొని దివ్యాంగులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి రైల్వే, బస్ పాస్‌లు అందించారు. కె.వెంకటాద్రి, సుబ్బన్న రెడ్డి, దివ్యాంగులు చిక్కాల వాసు, ఏడుకొండలు, బాపన్న, రత్నరాజు పాల్గొన్నారు.

మామిడి రైతులు ఆందోళన చెందవద్దు

మొగల్తూరు: మామిడి కాయలకు వచ్చే తెగుళ్లకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, మందులు పిచికారీ ద్వారా నివారించవచ్చని జిల్లా ఉద్యాన అధికారిఎల్.దుర్గేష్ తెలిపారు.గురువారం రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారితోటలో నిర్వహించిన తోటబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తేనె మంచు పురుగు, తామర పురుగు, కాయ పగుళ్ల నివారణకు రక్షణ చర్యలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల ఏలిషా, ఏడీఏ అనిల్ కుమారి, అధికారులు కె.ప్రియదర్శిని, డాక్టర్ ఎస్.మల్లికార్జునరావ పాల్గొన్నారు.

తాటాకిళ్లు దగ్ధం

పెనుగొండ: ఆచంట వేమవరం పెదపేటలో అగ్ని ప్రమాదంలో గురువారం రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కొండేటి మునలయ్య, యార్లగడ్డ రాజేష్ ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదంలో రూ.3 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. బాధితులను వైఎస్సార్ సీపీ నాయకుడు కొవ్వుల సురేష్ రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఘనంగా శ్రీ పుష్పోత్సవం

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెలివెల గ్రామంలో ఉన్న శ్రీ ఉమా సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ రాధాకృష్ణ స్వామివార్ల కల్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీ పుష్పోత్సవం నిర్వహించారు. అర్చకస్వామి పుల్లేటికుర్తి సత్య వెంకట నాగ భూషణం బ్రహ్మత్వంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. బోడపాటి విజయ్‌కుమార్- లక్ష్మీ నాగ మణి దంపతులు స్వామివారికి పుష్పోత్సవం నిర్వహించారు. తిల్లపూడి, వెలివెల గ్రామ సర్పంచ్‌లు నడపన శ్రీనివాసరావు, కెల్లా సింహాచలం, గ్రామ పెద్దలు బోడపాటి వెంకటనారాయణ, బోడపాటి ముని చక్రవర్తి పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

పెనుగొండ: స్థానిక అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు గురువారం వేద పండితులు ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో రుత్వికులు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, సుదర్శన హోమాలు నిర్వహించారు. వామన భజన మండలి సభ్యులు భజనలు కోలాటాలు నిర్వహించారు.

మే 13న లోక్ అదాలత్

పాలకొల్లు సెంట్రల్: స్థానిక కోర్టులో మే 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఉషా లక్ష్మీకుమారి తెలిపారు. గురువారం స్థానిక కోర్టు హాలులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఉషా లక్ష్మీకుమారి మాట్లాడుతూ కేసులు రాజీ చేసుకునే కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చన్నారు.లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల వంటి కేసులను పరిష్కరించుకోవచ్చని వివరించారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం


గుమ్మలూరులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

0పోడూరు: డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీఫ్లోర్‌లీడర్ గుంటూరి పెద్దిరాజు అన్నారు. గుమ్మలూరులో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని డ్వాక్రా మహిళలకు 3వ విడత వైఎస్సార్ ఆసరా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఎంపీపీ సుమంగళి సాగర్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆచంట నియోజకవర్గం అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు, నాయకులు కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఎంపీటీసీలు పోతాబత్తుల శ్రీలక్ష్మీదుర్గ, అంబటి సుధాకర్, ఐకేపీ ఏపీఎం ఎస్‌వీ ఆచార్యులు, గ్రామకమిటీ అధ్యక్షుడు ఎ.తిమ్మరాజు, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఉపసర్పంచ్ అల్లూరి గీత, బొక్కా వెంకటకృష్ణ, నేలపూడి సురేష్ పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడికి వినతి


ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్‌కి వినతిపత్రం అందజేస్తున్న రావిపాడు దళితులు

పాలకొల్లు అర్బన్: తాము ఉంటున్న స్థలాలు ఖాళీ చేయాలని పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారని పోడూరు మండలం రావిపాడు శివారు గాళ్లగుంత చెరువు గ్రామానికి చెందిన దళితులు గురువారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ వినతిపత్రం అందించారు. వందేళ్లకు పైగా గ్రామంలో ఆర్‌ఎస్ నెం.85/1లో ఉన్న సుమారు 1ఎకరం 57 సెంట్లలో 40 కుటుంబులు అసలు మినహా భూములను ఆక్రమించుకుని గృహాలు నిర్మించుకున్న జీవనం సాగిస్తున్నామని దళితులు ఆనందప్రకాష్ దృష్టికి తీసుకువచ్చారు. వీరిలో 30 కుటుంబాలకు పైగా పక్కా గృహాలు నిర్మించుకోగా మరో 10 కుటుంబాలు పక్కా గృహాలు నిర్మించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. తాము నివాసం ఉంటున్న స్థలాలు ఖాళీ చేస్తే ఆ స్థలంలో చెరువు తవ్వుతామని పంచాయతీ అధికారులు తమను బెదిరిస్తున్నామన్నారు. దీనిపై ఆయన స్పందించి తక్షణం తహసీల్దార్, ఎంపీడీవో ఇతర అధికారులను పంపించి నివేదిక రప్పించుకుంటానన్నారు. తాను స్వయంగా ఆ భూములను సందర్శించి న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో దిద్దే కమలాకర్, తెన్నేటి ఏసురత్నం, దిద్దే సుదర్శనరావు, దిద్దె వెంకమ్మ, కంకిపాటి జయమ్మ పాల్గొన్నారు.

అనగారిన వర్గాల ఆరాధ్య దైవం అంబేడ్కర్


పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: అణగారిన వర్గాల ఆరాధ్య దైవం, అంటరానితనం అనే అగ్నిలో కాలిన బంగారం డా.బీఆర్ అంబేడ్కర్ అని జిల్లా పరిషత్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీచైర్మన్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, వైసీపీ చింతలపూడి పరిశీలకులు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీలు సబ్బితి సుమంగళి, రావూరి వెంకటరమణ, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం కళాశాల ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లస్థలాలు

పోడూరు: అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేస్తుందని జెడ్పీచైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. మట్టపర్రు గ్రామంలో కొత్తగా ఇళ్లస్థలాలు మంజూరైన 17 మంది లబ్ధిదారులకు గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైనవారు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లోనే వారి అర్హతలు పరిశీలించి ఇళ్లస్థలాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల సొంతింటి కల సాకారం

పోడూరు: పేదల సొంతింటి కల సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాకారమవుతుందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అన్నారు. పెనుమదం జగనన్న కాలనీలో గ్రామానికి చెందిన సీయోను నూతనంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నాడు. గురువారం రాత్రి జరిగిన వారి గృహ ప్రవేశవేడుకలో పెద్దిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజును దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొత్రపాటి వీరాస్వామి, గ్రామకమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసు, బీరా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.